17వ సూర్య దినపత్రిక
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,1 జనవరి 2024

నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలి

– కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు నింపే సంవత్సరంగా 2024 ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సరికొత్త లక్ష్యాలు, విజయాలతో ప్రజల జీవితాల్లో మార్పులు రావాలని.. ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు.. ఇలా అన్ని రంగాల్లోనూ కాకినాడ జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని.. ఈ దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషిచేసేందుకు అధికార యంత్రాంగం అహర్నిశలు కృషిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో కీలక మైలురాళుగా నిలిచే వివిధ కార్యక్రమాలకు గత సంవత్సరం వేదికగా నిలిచిందని.. కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభవేళ మరిన్ని విజయాలకు పునాది పడాలన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రజలను కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అంగన్వాడీ, సమగ్రశిక్షా, మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

– ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్
– దుబారా తగ్గించుకుని వేతనాలు పెంచాలని జగన్‌కి హితవు

కాకినాడ,మేజర్‌న్యూస్ : సిఐటియు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం అంగన్వాడీ, సమగ్రశిక్షా ఉద్యోగుల, మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెలను విరమింపచేయలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి అధ్యక్షతన కచేరిపేట నందుగల జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, అంగన్వాడీ జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి, సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎం. చంటిబాబు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కన్వీనర్ నక్కెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జరిపినచర్చల్లో పార్ట్ టైం ఉద్యోగులు గంట మాత్రమే పనిచేస్తారనిచెప్పినమాటలనువెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల చేత గోడ్డు చాకిరి చేయించుకుని ఇలా చులకనగా మాట్లాడటం మానుకోవాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా125 మున్సిపాలిటీలకు గాను 75 మున్సిపాలిటీలలో సమ్మె జరుగుతుంటే మంత్రి ఆదిమూలపు సురేష్ ఐదు శాతమే సమ్మె జరుగుతుందని పత్రికలలో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, పోటీ కార్మికులకి రోజుకి 2000 చెల్లించి పని చేయించడానికి సిద్ధపడిన జగన్ ప్రభుత్వం, సమ్మెలోఉన్న మున్సిపల్ కార్మికులకి రోజుకి 1000 రూపాయలు జీతం కుడా ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. ఇంజనీరింగ్ కార్మికులకి హెల్త్ అలవెన్స్ ఇస్తామని ప్రకటించిన మంత్రి ఇప్పటివరకు జీవో ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్లనువిరామంలేకుండా నడపాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సచివాలయ ఉద్యోగుల చేత నడపడానికి సిద్ధపడ్డ జగన్ ప్రభుత్వం, అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని ఎందుకు అమలు చేయట్లేదని తిరిగి ప్రశ్నించారు. రైతులు పోరాటంతో మోడిచేతే క్షమాపణలు చెప్పించారని, ఉద్యోగులు, కార్మికులు పోరాడితే జగన్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పదని, లేకపోతే రాజకీయ భవిషత్తుని త్యాగం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులం దరిని జగన్ హామి మేరకు రెగ్యులర్ చేయాలని, అప్పటివరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుచేయాలని, 10లక్షల భీమా సౌకర్యం అమలుచేయాలని, 3వతేదిజగన్‌కికనపడేలా కాకినాడలో ఫ్లెక్సులుఏర్పాటుచేసి,ఆందోళన నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.ఎం.ఎం.ఆర్. ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్మ, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబాబు, 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమణ, రాజబాబు,భాను,ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణి, జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు త్రిమూర్తులు, శ్రీకాంత్, మున్సిపల్ జిల్లా నాయకులు, పెంక్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు,జిల్లా కమిటీ సభ్యులు యు.ఎస్.ఎం.రెడ్డి, యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఇబ్రహీం, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసూరిబాబు, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నాయకులు జోగా అప్పారావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్ల ఈశ్వరి, ఏపీ పంచాయితీ వర్కర్స్&హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మెడిశెట్టి వెంకటరమణ, సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనాగమణి, కోశాధికారి పి.రాజు, చరణ్, అంగన్వాడీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి జ్యోతి, సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు కామేశ్వరి తదితరులు మద్దతుగా మాట్లాడారు.

31వ డివిజన్‌లో జనసేన 'ముస్లిమ్ సచార్ యాత్ర'

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇన్‌ఛార్జ్ ముత్తా శశిధర్ ఆలోచనలతో ఆదివారం 31వ డివిజన్ రంగయ్యనాయుడు స్ట్రీట్‌లో జనసేన ముస్లిమ్ సచార్ యాత్ర ఆదివారం డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.ఈ ప్రాంతంలోని ముస్లిం ప్రజలతో డాక్టర్‌బాబు పర్యటిస్తూ యాత్రని చేపట్టారు. ఈయాత్రలో పాల్గొన్న మెయినుద్దీన్ మాట్లాడుతూఇటీవల ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముస్లిం వర్గాలకు అది చేసాం ఇది చేస్తున్నాం, అనిఈ జగన్మోహన్ రెడ్డి చెబుతుంటాడనీ అవి విన్న జనాలు హమ్మో యెన్ని చేస్తున్నాడో అని ఆశ్చర్యపోయారనీ నిజానికి అవన్నీ మబ్బుల్లో నీళ్ళన్నారు. ఈ ముఖ్యమంత్రి మాటల్లో కోటలు కట్టడం తప్ప వాస్తవానికి ఏమీ ఉండవని ముస్లిం ప్రజలు వాపోతున్నారన్నారు. జనసేన పార్టీ ముస్లిం వర్గాల ప్రయోజనాలని కాపాడతుందని చెపుతూరాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మొయినుద్దీన్,పఠాన్ ఖాన్,బషీర్,ఎస్.కె ఇమామ్,ఎం.డి జాఫర్, కరీమున్నిసా, నజీనా, నసీమా,తాహెరా,బాధా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి వైద్య సేవలు

– రోగులకు అన్నదానం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్టు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమ మహేష్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సంపత్ కుమార్ పాల్గొని, సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారికి 39మందికి రక్తపరీక్షలు, 7 గురికీ థైరాయిడ్ పరీక్షలు, 7గురుకి ఫిజియథెరపీ చేసినట్టు స్వామిజీ తెలిపారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజి కోరారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది, వాలంటీర్స్ గాదిరాజు వెంకటలక్ష్మి, దుళ్ళపల్లి కృష్ణకిషోర్, దుళ్లపల్లి సరళ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజి తెలిపారు.

లోక మానవాళి రక్షణార్థమై ఏసుక్రీస్తు జననం

నల్లజర్ల, మేజర్ న్యూస్ : లోక మానవాళి రక్షణార్థమై పుణ్య మానవునిగా భువికేతెంచిన ఏసుక్రీస్తు జననం కొనియాడ దిగినదని క్రిస్టియన్ మైనారిటీ డెవలప్మెంట్ కౌన్సిల్ (సీఎండీసీ) పౌండర్ అండ్ ప్రెసిడెంట్ రెవరెండ్ పండు ప్రేమ్ కుమార్ అన్నారు. మండలంలోని సుభద్రపాలెం గ్రామంలో శాలెం ప్రార్థన సహవాసం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి బ్రదర్ కె.మాణిక్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండు ప్రేమ్ కుమార్ విశ్వాసుల నిర్దేశించి మాట్లాడుతూ క్రీస్తు యేసు బోధనలను ప్రజలు ఆచరణలో తీసుకొని ప్రేమ, త్యాగం, దయాగుణం కలిగి ఉండాలన్నారు. సీఎండీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ గుణ శామ్యూల్ మాట్లాడుతూ దాతృత్వానికి ప్రతీకయే క్రిస్టమస్ అని బోధించారు. అనంతరం దాతలు కే.జే ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కె.రాబిన్ పాల్, సిస్టర్ మనెల్లి దుర్గా, బేబీ రాణి, పండు ప్రేమ్ కుమార్, గుణ శామ్యూల్, బ్రదర్ మాణిక్యం దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన రగ్గులు చీరలు 85 మంది వృద్ధులు, వితంతువులకు దాతల చేతుల మీదుగా అందించారు. అనంతరం సండే స్కూల్ పిల్లలు అభినయ గీతాలు, క్రీస్తు పుట్టుక నాటిక ప్రదర్శించారు. పెనుమాక రాజు దంపతులు ఏర్పాటుచేసిన స్టీల్ బాక్సులను సండే స్కూల్ పిల్లలకు బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో పాస్టర్ పలివెల జెకర్యా, గ్రామ పెద్దలు పాతకోకల పద్దయ్య, సంఘ పెద్దలు పెనుమాక వెంకట్రావు, వేల్పూరు శేఖర్, బాదంపూడి వెంకటేశ్వరరావు, జీవన్, 108 రాజేష్ పాల్గొన్నారు.

పెయింటర్‌లకు కమ్యూనిటీ హాల్ కావాలి

గోకవరం, మేజర్ న్యూస్ : మండలంలో 500 మంది ప్రింటర్స్ ఉన్న ఎంతవరకు కమ్యూనిటీ భవనం లేకపోవడంతో ప్రతి నెల ఒకటవ తేదీన 500 మంది ప్రభుత్వ కార్యాలయాలు వద్ద చెట్ల కింద సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని సెంటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బొల్లం బాపిరాజు, చెప్పారు. ఇప్పటికైనా కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం స్థలం ఇప్పించాలని పెయింటర్స్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతినెల 1వ తేదీ వచ్చేసరికి మీటింగ్ పెట్టుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని కాబట్టి అధికారులు స్పందించి కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏజెన్సీలో రూ.10లక్షలు గంజాయి పట్టివేత

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు అక్రమంగా రవాణా అవుతున్న సుమారు రూ.10లక్షల రూపాయలు విలువైన 320 కిలోల గంజాయి గంగవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు గంగవరం శివారు ప్రాంతంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానంగా ఒక వ్యక్తి బైక్ పై (పైలెట్) కనిపించగా అతనిని ఆపి విచారించడం జరిగిందన్నారు. ఒడిస్సా రాష్ట్రం గరిమెళ్ళ ప్రాంతం నుండి గుర్రాలపై గంజాయిని తీసుకువచ్చి, అక్కడినుండి వాహనాలపై గంజాయి అక్రమంగా తరలిస్తున్నారని ఆయన అన్నారు. నర్సీపట్నం మండలం బొడ్డపల్లికి చెందిన గొల్లవిల్లి జియ్యాన్న (పైలెట్), జార్ఖండ్ రాష్ట్ర పరిదధిలోని జంషెడ్ పూర్ వాసి (ట్రాక్టర్ డ్రైవర్) పెద్దింటి తిరుమలరావు, జి.మాడుగుల మండలానికి మండోదరి గణేష్ (మెకానిక్), ఈ మాడుగుల మండలం బడిమెల గ్రామానికి చెందిన దళా (డ్రైవింగ్ కోసం), జీకే వీధి మండలం బడిమెల గ్రామానికి చెందిన ముర్ల బాలరాజు లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి ఒక సైకిల్, గంజాయి రవాణాకు వినియోగించిన ట్రాక్టర్, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంగవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

"సూర్య దినపత్రిక" 17వ వార్షికోత్సవం మరియు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
M/s VALLIKARHIKEYA
ELECTRONIC SCALE SERVICES
Prop: Yalla Rajeev & Sons.
8-4-62/1, Annabattula Street, AMALAPURAM

"సూర్య దినపత్రిక" 17వ వార్షికోత్సవం మరియు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మండల మహిళా సమాఖ్య
ఆర్. ఎమ్. డి. గంగాధర్, ఏ. పి. ఎమ్.
కామాడి రాజేశ్వరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు
ఎన్. సత్యవతి, సి.సి. - కె. శ్రీనివాస్, సి. సి.
అంబాజీపేట మండలం, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

"సూర్య దినపత్రిక" 17వ వార్షికోత్సవం మరియు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
కె. శ్రీనివాసరావు, పి.డి. జి. ॥ ఎస్. ప్రసాద్, ఈఈ
కె. సుజాత, డి.ఈ.
ఎన్. సత్యవతి, అసిస్టెంట్ ఇంజనీర్ - ఎన్. సుబ్రహ్మణ్యం,
వర్క్-ఇనస్పెక్టర్
హౌసింగ్, అంబాజీపేట మండలం, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

"సూర్య దినపత్రిక" 17వ వార్షికోత్సవం
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
వాడ్రేవు సీతారామాంజనేయ ప్రసాద్ (రాంబాబు)
సీనియర్ దస్తావేజు లేఖరి
మరియు సిబ్బంది - అంబాజీపేట మండలం,

నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
ప్రకాష్ ట్రేడింగ్ కంపెనీ
కురిడి కొబ్బరి కాయల వ్యాపారం
ప్రకాష్ ట్రేడర్స్
కురిడి కొబ్బరి కాయల వ్యాపారం
Original Buffalo MILK
ప్రకాష్ ప్యూర్ మిల్క్
అంబాజీపేట - 533 214

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రికి చెందిన ఐనగడ్డ శ్రీరామరాజు, భాను దంపతులు రూ.1,01,116లు; భీమవరం పట్టణం శ్రీరామపురంకు చెందిన ఏ.వెంకట నాగ రవీందర్ రూ.10,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కిషోర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పులిదిండి గ్రామంలో 9 లక్షల రూపాయలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బిల్డింగ్ నందు చేపట్టిన మరమ్మత్తు పనులను, నూతనంగా నిర్మించిన షెడ్డును, రూ.5 లక్షలతో నిర్మించిన కాల్వర్టును, వెలిచేరు గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, సర్పంచులు వేముల శ్రీనివాస్, పాల నాగేశ్వరరావు, కొల్లి శ్యామ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో టీడీపీ జెండా ఎగురుతుంది - ముప్వా శ్రీనివాస్

ఎటపాక,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో టీడీపీ జెండా ఎగురుతుందని, రాక్షసపాలనకు ప్రజలు స్వస్తి చెప్పడం ఖాయమని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్వా శ్రీనివాస్‌అన్నారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయని, అభివృద్ధి అన్నది ఎక్కడా కనిపించడం లేదని ఆయన దుయ్యబట్టారు. కేవలం కొంతమందికి మాత్రమే సంక్షేమ పథకాలను అందించి అంతా మంచే చేస్తున్నామనే భ్రమలో నేడు ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. తెలుగుదేశం హయాంలో గ్రామాలను పట్టణాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే నేడుజగన్‌రెడ్డిఅధికారంలోకి వచ్చాక ప్రజధానాన్ని దోచుకోవడం పనిగా పెట్టుకున్నాడని,అందులోభాగంగాగ్రామ పంచాయతీ ఖాతాలో ఒక్క రూపాయి కూడా కాజేసి సర్పంచుల అధికారులను నిర్వీర్యం చేసారని అన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భూ కబ్జాలు, పేదల భూములను ఆక్రమించడం, దోపిడీలు, దౌర్జన్యాలు, దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నారని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వాస్తవాలను తెలుసుకున్నారని, వైసీపీ దుర్మార్గపు పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా జగన్‌మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చెందలంటే టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని, కావున రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వెయ్యాలని ఆయన కోరారు. టీడీపీ పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రజల వెంటే ఉంటూ వారి కష్టాలను తెలుసుకుంటూ మేము మీకు అండగా ఉంటాం అని, నాయకులకు,

కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని ఆయన అన్నారు. టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలాగా పని చేయాలనీ, టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో, లోకేష్ బాబు సారాధ్యంలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరారు. 2024 సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, టీడీపీ నాయకులకు, అధికారులకు ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వ్యాక్సిన్ సిద్ధం

- పశు వైద్యాధికారి తరుణ్ కుమార్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలు వేయడానికి 11వేల డోసులు సిద్ధంగా ఉన్నట్లు పశువైద్యాధికారి తరుణ్ కుమార్ తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలునాలుగు నెలల పైబడిన పశువులకు ఆవులు, గేదెలుకు 2024 జనవరి 2 నుండి నెలరోజుల పాటు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని ఆవులు గేదెలకు టీకాలు వేయడం జరుగుతుందని రైతులు ప్రతి ఒక్కరు నాలుగు నెలల పైబడిన పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకొని పశు సంపదను కాపాడు కోవాల్సిందిగా పశువైద్యాధికారి తరుణ్ కుమార్ కోరారు.

రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో రాజవొమ్మంగి

- గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి వాలీబాల్ రన్నర్స్ లో రాజవొమ్మంగి గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం స్థానిక విలేకరులకు తెలిపారు. విద్యార్థినులు సబిత, దివ్య భారతి, సమీరా రెడ్డి, సంధ్యారాణి, సత్య శివ దుర్గ ప్రసన్న, హేమ లలిత దేవాంజలి, పిఈటిలను ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఉచిత యోగా ఆశ్రమాన్ని ప్రారంభించిన పప్పుల వెంకటకర్ణ

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : కొత్తపేట శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ అధ్వర్యంలో పప్పుల వారు పాలెం గ్రామ సచివాలయంలో ఉచిత యోగా ఆశ్రమాన్ని పప్పుల వెంకటకర్ణ ప్రారంభించారు. యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో పరిపూర్ణమైన సంపూర్ణ ఆరోగ్యం పరిపూర్ణమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కోసం ఉదయాన్నే యోగా ఆసనాలు సూర్య నమస్కారాలు ప్రాణాయామాలు చేస్తే బీపీ షుగర్ గ్యాస్ట్రిక్ సమస్యలు ఉండవని అలాగే గుండె, పేగు, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు మరియు మలబద్ధకం అజీర్ణం కీళ్ల నొప్పులు అదేవిధంగా స్త్రీలకు మంత్లీ ప్రాబ్లమ్స్‌లో వచ్చే సమస్యలు నుంచి యోగాసనాలు దూరం చేస్తుందని అలాగే ఈ ఉచిత యోగా కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని యోగా గురువు డాక్టర్ యోగా శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల రాజా గారు పప్పుల సత్యప్రసాద్ గారు పప్పుల శ్రీనివాస్ రావు గారు పప్పుల సురేష్ కుమార్ గారు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు

- గొల్లప్రోలు ఎస్సై బాలాజీ

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు ఎస్సైగా ఎస్ బాలాజీని నియమిస్తూ గడచిన నాలుగు రోజుల క్రితం కాకినాడ జిల్లా పోలీస్ సూపర్డెంట్ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎస్సై బాలాజీ ఆదివారం ఉదయం గొల్లప్రోలు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు గొల్లప్రోలు ఎస్సైగా ఇక్కడ పని చేసినటువంటి వినయ ప్రతాప్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ విఆర్ కు బదిలీపై వెళ్లినట్లు పోలీసు వర్గాల నుండి సమాచారం. ఈ సందర్భంగా ఎస్సై బాలాజీ ఇలా మాట్లాడారు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అసంఖిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవు ని గొల్లప్రోలు ఎస్సై బాలాజీ హెచ్చరించారు. అలాగే పై అధికారుల ఆదేశాల కు అనుగుణంగా వ్యవహరిస్తూ నిరంతరం పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అని ఎస్సై బాలాజీ పేర్కొన్నారు అలాగే ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని ఎటువంటి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని ఎస్సై బాలాజీ యువతకు సూచించారు.

ఘనంగా మోడరన్ స్టార్ మెరిట్ అవార్డుల ప్రధానం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో ఫీజు రాయితీ ఇవ్వడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించవచ్చనే లక్ష్యంతో మోడరన్ స్టార్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించినట్లు మోడరన్ అధినేత లయిన్ జి.వి.రావు తెలిపారు. మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో గరిగపాటి రుద్రయ్య చౌదరి మెమోరియల్ హాల్ నందు మోడరన్ స్టార్ స్కాలర్షిప్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. 72 గ్రామాలకు చెందిన 1269 విద్యార్థులు ఈ స్కాలర్షిప్ టెస్ట్ కి హాజరుకాగా నాలుగు విభాగాల్లో విజేతల్లో నిలిచిన 64 మంది విద్యార్థులకు మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ నగదు పురస్కారం, మొమెంటో, మెడల్ అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జి.వి. రావు మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఫీజు రాయితీ రూపంలో స్కాలర్షిప్ అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం జి.వి.రావు మనవడు భువన్ చౌదరి, మోహన శ్రీలక్ష్మి ప్రసన్న దంపతులు లక్కీ డ్రా తీసి 8 మంది విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇస్తున్నట్లు సభికుల కరతళ ధ్వనుల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మోడరన్ ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ విద్యార్థులకు టెన్త్ తర్వాత ఉండే వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశములను వివరిస్తూ కెరీర్ కౌన్సిలింగ్ పై ఆసక్తికరంగా మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు స్పందిస్తూ గత 46 విద్యా సంవత్సరాలుగా మోడరన్ చేస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ చల్లా శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, మోడరన్ ఇంటర్మీడియట్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పులిమేరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం

- పాల్గొన్న అధికారులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ బి.బి.వి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ మాట్లాడుతూ పిఎం జన్‌ధన్ యోజన, పిఎం స్వానిధి, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి భీమా, తదితర పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి సుమారు 17 రకాల పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిజెపి నాయకురాలు తుమ్మల పద్మజ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, చేతివృత్తుల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. రూ.5లక్షల రూపాయల విలువైన ఆయుష్మాన్‌భవ కార్డులు, ప్రపంచంలోనే భారీ కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. బిజెపి పెద్దాపురం ఇన్‌చార్జి విత్తనాల వెంకటరమణ తెలుపుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయడం జరుగుతుందని, పిఎం కిసాన్ ద్వారా ప్రతీ రైతుకు రూ.6000/- కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పులిమేరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, బిజెపి యువ మోర్చ నాయకురాలు కరెడ్ల దేవి, వైసిపి నాయకులు తుమ్మల అచ్యుతరామయ్య, బిజెపి నాయకులు చెరుకూరి రమేష్, తోట సత్య, పలువురు లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

నిరంతరాయంగా పేదలకు భోజన వసతి

- నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 600వ రోజు అన్నదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ ద్వారా పేదలకు భోజన వసతి 600 రోజులు పూర్తయిన సందర్భముగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ సారధ్యంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, ఫౌండేషన్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి, ముమ్మిడివరం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు అంగాని శేషగిరి వర్మ ముఖ్య అతిథులుగా కేక్ కట్ చేసి చెరుకూరి సాయిరాం ఏర్పాటుచేసిన భోజనాలను పేదలకు భారీ ఎత్తున పంపిణీ చేశారు. అనంతరం చెరుకూరి సాయిరామ్ వర్మ పేద విద్యార్థిని చదువు నిమిత్తం నగదు సహాయం మరియు డిగ్రీ చదువు పూర్తి వరకు అయ్యే ఖర్చు కల్పించడం జరిగింది. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం ఉన్న లేకపోయినా ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టీ అన్నారు. విజయవంతంగా 600 రోజులు అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ పూర్తి చేసుకోవడం ఫౌండేషన్ విజయమన్నారు. ఈ కార్యక్రమానికి అండగా ఉంటున్న ఫౌండేషన్ సభ్యులకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అండగా ఉన్న ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరామ్ వర్మకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి వీరబాబు, మండపాక నాగబాబు, ఊటుకూరు చక్రవర్తి, ఫౌండేషన్ సభ్యులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ధనలక్ష్మికి కొత్త ప్రభుత్వంలో న్యాయం జరిగేవరకూ పారితోషికం

- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య

కాకినాడ, మేజర్ న్యూస్ : గత మూడురోజులుగా జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కాకినాడ సిటిలో బసచేసి పార్టీ శ్రేణులని ఎన్నికల సమరానికి సన్నద్ధం చేయడం, రివ్యూ సమావేశాలు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంలో పవన్ కళ్యాణ్ దృష్టికి రచ్చా ధనలక్ష్మి అనే మహిళ వాలంటీరుగా అన్ని అర్హతలు కలిగిఉండి పోటీలో ఎన్నిక అయినా కేవలం జనసేన పార్టీ అభిమాని అన్న కారణంతో ఉద్యోగం నిరాకరించిన విషయం తెలిసింది. దీనిపై ఆయన స్పందిస్తూ ఇది అధికార పార్టీ రెండు నాలుకల విధానమనీ మీకు న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు, దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య ఆ మహిళకి కొత్త ప్రభుత్వంలో న్యాయం జరిగే వరకు వలంటీరుగా పొందే పారితోషికాన్ని తాను అందచేస్తాను అని బాధ్యత తీసుకుని ఆదివారం ఆమెకు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి తప్పుడు నిర్ణయాలతో ఉద్యోగానికి నిరాకరింపబడినవారు కాకినాడ సిటిలో తమని సంప్రదిస్తే తాము వారికి కొత్త ప్రభుత్వం ఏర్పడి న్యాయం జరిగేవరకు పారితోషికాన్ని అందచేసే ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పే మాటలకీ చేసే పనులకీ పొంతన ఉండదనీ, సభల్లో తాము దేనిలోను కులాలు చూడము, మతాలు చూడము, రాజకీయ పార్టీల సానుభూతిపరులని చూడము అని చెపుతాడనీ, తీరా అందచేసే టైంకి హుళక్కి చేస్తాడనీ, జగన్మోహన్ రెడ్డికి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించడం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, 15వ డివిజన్ అధ్యక్షుడు సాంబ, ఆకుల శ్రీనివాస్, మనోహర్‌లాల్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం పి.బి.దేవం శ్రీ శారదా రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలు, చిత్రపటాలు, కరపత్రాలను ప్రత్యేక పూజలు నిర్వహించి స్పర్శ చేసి వృద్ధి చేసిన అనంతరం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ కార్యక్రమం నిర్వహించే కార్యక్రమాన్ని ఆదివారం ఉదయ చేపట్టినట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అయోధ్యలో బాల రాముని పూజించిన అక్షింతలను,భవ్యమైన రామమందిర చిత్రపటాన్ని, దానితో పాటుగా కరపత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక సమితిలో ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు సుమారు 2500 హిందువుల కుటుంబాలకు అందించే విధంగా అక్షింతలను రామనామ స్మరణ చేస్తూ ప్యాకెట్లలో నింపారు. ఈ అక్షింతలను అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీరామనామ సంకీర్తన కావిస్తూ జనవరి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు సత్యనారాయణ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ సభ్యులు నువ్వుల బాబ్జీ,తోటకూర సూర్య ప్రభాకరరావు, బత్తుల నాగబాబు, కంటిపూడి భద్రం తదితరులు పాల్గొన్నారు.

కోటజంక్షన్‌లో అమృత భారత్ ఎక్స్ప్రెస్ రైలుకి స్వాగతం

సామర్లకోట, మేజర్ న్యూస్ : పేద ప్రజలు వేగవంతమైన ప్రయాణాన్ని సాగించేందుకు వీలుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్‌లో ప్రారంభించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ శనివారం మాల్దా జంక్షన్లో ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైలు ఆదివారం సామర్లకోట జంక్షన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సామర్లకోట రైల్వే స్టేషన్‌కి చేరుకుని స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైలు పైలెట్లకు సాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అమృత భారత రైలు 22 బోగిలతో పేద ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఈ రైలులో 16 రిజర్వేషన్ బోగీలు 6 జనరల్ బోగీలు కలిగి ఉంటుందని సూర్య నారాయణ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై డి రామారావు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తుమ్మల పద్మజ మాలకొండయ్య తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మహాకుంభాభిషేకానికి ఐదు కేజీల నాటు ఆవు నెయ్యి అందించిన రాష్ట్ర నారా లోకేష్ యోజన ఫౌండేషన్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జ్యోతుల నెహ్రూ తలపెట్టిన కోటి మట్టి శివలింగాలతో మహాకుంభాభిషేకం కార్యక్రమానికి స్వచ్ఛమైన నాటు ఆవు నెయ్యి 300 కేజీలు అవసరం అవడంతో అనేకమంది స్వచ్ఛమైన నాటు ఆవు నెయ్యి అందిస్తున్నారు. అందులో భాగంగా కొత్తపేట నియోజకవర్గ ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన రాష్ట్ర నారా లోకేష్ యోజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చెవ్వూరి సుబ్బారావు స్వచ్ఛమైన ఐదు కేజీల నాటు నెయ్యి జ్యోతుల నెహ్రూ మణి దంపతులకు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కోటి మట్టి శివలింగాల మహా కుంభాభిషేకానికి స్వచ్ఛమైన ఆవు నెయ్యి అందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఈ మహాత్తర కార్యక్రమంలో మాకు పాలుపంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఇచ్చే దాతలు అందించి ఈ మహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు, తోట సునీత, కుంచె తాతాజీ, మంచి కంటి శ్రీను, చిటికెన రమేష్రమేష్, జుత్తుగా ఆనందరాజు, కంఠ శ్రీను, జ్యోతుల వీరభద్రరావు, పుర్రె సూరన్న, డాక్టర్ విజయకుమార్, కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

వైయస్ఆర్ పెన్షన్ కానుక

రు.2750 నుంచి రూ.3 వేలకు పెంపు

- మండలాలు వారీగా వేడుకగా పెన్షన్ పంపిణీ జనవరి 1 నుంచి 6 వరకు షెడ్యూల్
- జిల్లాలో 2,44,840 మందికి రు.67,57, 19,750/-
- కొత్తగా జిల్లాకు మరో 1000 పెన్షన్లు మంజూరు
- కలెక్టర్ డా కే.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వై ఎస్ ఆర్ పింఛను" కానుక జనవరి ఒకటి నుంచి మరో రూ 250 లు పెంచడం ద్వారా రూ.3 వేలను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈనెల 1 వతేది నుండి 6 వ తేదీ వరకు ఆయా మండలాలు, మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నా మన్నారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.

జనవరి 1 - నిడదవోలు అర్బన్
జనవరి 2 - నిడదవోలు గ్రామీణ, తాళ్లపూడి, గోకవరం, దేవరపల్లి
జనవరి 3 - అనపర్తి, కడియం, సీతానగరం
జనవరి 4 - పెరవలి, బిక్కవోలు, చాగల్లు, కొవ్వూరు రూరల్, కొవ్వూరు అర్బన్, రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్ రాజానగరం,
జనవరి 5 - గోపాలపురం, రంగంపేట
జనవరి 6 - కోరుకొండ, నల్లజర్ల, ఉండ్రాజవరం

జిల్లాలో ప్రస్తుతం జిల్లాలో 18 రకాల పెన్షన్లు 2,44,840 ఉన్నాయని, వీటినిమిత్తం ప్రస్తుతం రు.67,57, 19,750/- పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

వీటిలో 8 రకాల ఫింఛన్లను(1. వృద్ధాప్య పెన్షన్, 2. చేనేత కార్మికుల పెన్షన్, 3. వితంతు పెన్షన్, 4.కల్లుగీత కార్మికులు, 5.ట్రాన్స్ జెండర్ల పెన్షన్, 6.మత్స్యకారుల పెన్షన్, 7. ఒంటరి మహిళల పెన్షన్, 8. సాంప్రదాయ చర్మకారుల పింఛను)లను రు. 2750/-ల నుండి 3,000/-లకు పెంచడం ద్వారా ఫింఛన్ల పంపిణీ మొత్తం 72,66,42,000 రూపాయలకు పెరగనున్నదన్నారు. ప్రస్తుతం ఉన్న 2,44,840లకు అదనముగా 6 నెలలకు ఒక సారి కొత్తగా మంజూరు అయ్యే ఫింఛన్లు మరొక 1000 వరకు ఉన్నాయన్నారు. వీటి వెరిఫికేషను జరుగుచున్నదని వీటితో మొత్తం పింఛన్లు సంఖ్య 2,54,000 వేలకు చేరుకోగా వీరి కొరకు పింఛన్లు పంపిణీ నిమిత్తంరు.75 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

తెదేపా నేత కుందులచే అన్ని చర్చిలకు నూతన సంవత్సర కేకులు పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ నిడదవోలు నియోజకవర్గంలోని అన్ని చర్చ్‌లకు కేకులు అందించేలా సుమారు 800 కేకులు మధురమ్స్ వారి గోపాలపురం ఫ్యాక్టరీలో తయారు చేయించి 4 వ్యాన్‌లలో నియోజక వర్గం అంతా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుందుల మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరూ ఆనందంగా వేడుకగా జరుపుకోవాలని ఉద్దేశంతో తాను వరుసగా రెండో ఏడాది ఈ కార్యక్రమం చేస్తున్నానని తెలియజేశారు. నిడదవోలు నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆరవ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, వారంతపు సెలవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె ఆదివారంకు 6వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వర్రే గిరిబాబు, ఈశరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, ముత్యాల దుర్గ, వర్రే భవాని, మడికి మోహనరావు, దొండపాటి శేషారావు, యాసలపు శ్రీకాంత్, వర్రే రాజేష్, కె.వి.రమణ, బాసిన భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

45వ వార్డులో జనసేన 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్‌కి హామీ' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్‌కి హామీ యాత్రా కార్యక్రమం ఆదివారం 45వ వార్డ్ శ్రీరామనగర్ ప్రాంతంలో అగ్రహారపు సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఏనాడైతే ఈ వై.సి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో ఆనాటినుండే నిర్మాణ రంగంలో చీకట్లు అలుముకున్నాయన్నారు. ప్రకృతి ప్రసాదించే ఇసుకని అడ్డం పెట్టుకుని కార్మికుల కడుపులు కొట్టింది ఈ ముఖ్యమంత్రి అని ఆరోపించారు. అందరికీ నీడనిచ్చే ఇల్లు కట్టే వీరికి సొంత నీడ నిచ్చే గూడు లేదనీ, అది తాము అందిస్తామన్నారు. అందుకే నేడు భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే మానిఫెస్టోలో రూపకల్పన చేసేలా తమ జనసేన తెలుగుదేశం పార్టీలు అడుగులు వేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, ప్రసన్న కుమార్, నగేష్, దుర్గ, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆవిర్భవ వేడుకలు

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం దమ్మక్కగూడెం (పురుషోత్తపట్నం)లో ఆదివారం ఘనంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. కాక రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను కొమరం భీమ్ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించిన తర్వాత ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90)1990 డిసెంబర్ 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెన్నెరసాని ఆశ్రమ పాఠశాలలో ఐఏఎస్ ల సహకారంతో స్థాపించడం జరిగిందని, తర్వాత సొందే వీరయ్య, సున్నం వెంకటరమణ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్స్ సాధించడం, ఆదివాసి విద్యార్థులకు కోరుకున్న గ్రూపులో సీట్లు ఇచ్చే జి.ఓ 267, ఉపాధ్యాయ నియామకాలకు జీవో నెంబర్ 3, పోలీస్ శాఖలో 109, ఆరోగ్య శాఖలో జిఓ నెంబర్ 68, గ్రామ వార్డు సచివాలయాల్లో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు ఇవ్వాలని హైకోర్టుకు వెళ్తే ప్రభుత్వం జీవో నెంబర్ 97 ద్వారా అన్ని పోస్టులు ఆదివాసీలకు ఇవ్వడం జరిగింది.

ఐటిడిఏ లో టెట్ కంటి ఆర్టి పరీక్ష నిర్వహించి డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు ఇప్పించడం, ఆదివాసి ఉపాధ్యాయులకు 100% ప్రమోషన్లు ఇప్పించడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని, అనేక పోరాటాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇప్పించిన ఘనత ఆదివాసి సంక్షేమ పరిషత్‌కే దక్కుతుందన్నారు. అలాగే 2008, 2022 పోలవరం నిర్వాసితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని భూ పోరాటం చేశారని, లంబాడాలు ఎస్టీ కాదని హైకోర్టులో మొట్టమొదటిసారిగా కేసు వేసిన చరిత్ర సంక్షేమ పరిషత్‌ది, ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించాలని రేలా పండుమ్ పేరుతో నాలుగుసార్లు చింతూరులో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆట జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నూప అనిల్, ఇరకం కాంతారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి కూర నాగేశ్వరావు, మండల మహిళ అధ్యక్షురాలు సోడే నాగమణి, ఊకే కాంతమ్మ, బుటారి రుక్మిణి, సూర్రు వెంకటలక్ష్మి, కుర్సం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీ.వీ.టీ.జీ. గ్రామాల్లో ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమాలు నిర్వహణ

వి.ఆర్.పురం,మేజర్ న్యూస్ : వరరామచంద్రాపురం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని పీ.వీ.టీ.జీ.(కొండ రెడ్ల) గ్రామాలైన కొల్లూరు, గొందూరు, తుమ్మిలేరు, పోచవరం గ్రామాల్లో ప్రధానమంత్రి జన్.మన్, కార్యక్రమాలను, అధికారులు శనివారం నిర్వహించారు. ఈ పథకం ముఖ్యంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలను, పీ.వీ.టీ.జీ. (కొండ రెడ్ల) ప్రజలకు వివరించి,ఎవరికి ఏమి లేవో గుర్తించి వారివద్దనుంచి ధరఖాస్తులు స్వీకరించి వారికి అవి అందచేయటం జరుగుతుందని. ఈ మేరకు అధికారులు ఆయా కొండరెడ్ల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, పథకం గురించి స్థానిక గిరిజనులకు అవగాహన కల్పించారు. అంతేకా కుండా ఎవరికి ఏమీ కావాలో తెలుసుకొని, వారి వద్ద నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. అలాగే ఆయా గ్రామాల్లో ప్రభుత్వ వైద్యులు వైద్యాశిబిరాలను ఏర్పాటుచేసి, రోగులను పరీక్షించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ.ఎం & హెచ్.ఓ. పుల్లయ్య, ఏ.పీ.ఎం. కిషోర్ బాబు, తుమ్మిలేరు సెక్రటరీ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

- రాజమండ్రికి పేరు తేవాలి
- ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో

నిడ్జామ్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ ప్రారంభించిన..

- ఎంపీ మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిడ్జామ్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 2023-24 ను ఎంపీ భరత్ ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. క్రీడా జ్యోతిని వెలిగించి, గాలిలోకి బెలూన్లు వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ గతంలో క్రీడల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రీడలంటే ఎక్కువ ఆసక్తి అని, క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగం కోసం కాకుండా రాష్ట్రానికి, ఉన్న ఊరుకీ గుర్తింపు తెచ్చేలా ఒక లక్ష్య సాధనతో క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఒలంపిక్స్‌లో పతకాలను దక్కించుకోవడమే లక్ష్యంగా విద్యార్థి దశ నుంచే అథ్లెటిక్స్, క్రీడలలో రాణించాలని కోరారు. ముందు యువత ఫిట్ గా ఉండాలన్నారు. అప్పుడే యంగ్ ఇండియాగా గుర్తింపు వస్తుందని ఎంపీ భరత్ అథ్లెట్స్ ను ఉద్దేశించి స్ఫూర్తివంతమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేంద్ర, శివకుమార్, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

'జగనన్న ఇళ్ళు' పథకంలో స్కాంపై గోడపత్రిక

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో దళిత రక్షణ సమితి నాయకుడు విజయ్ సమక్షంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదివారం జగనన్న ఇళ్ళు పథకంలో స్కాంపై గోడపత్రికను విడుదల చేసారు.

ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్షలాది ప్రజలకు సొంత ఇళ్ళు కట్టి ఇస్తాం అని ఆర్భాటంగా జగనన్న ఇళ్ళు పథకాన్ని ప్రారంభించారనీ, తీరా ఊళ్ళలో ఉన్న ప్రభుత్వ భూములు సరిపోవనీ ఊరిబయట ప్రయివేట్ భూములు వొంద విలువ చేసేవి వై.సి.పి. నాయకులే కొని వాటిని లక్షల విలువతో ప్రభుత్వంతో కొనిపించారనీ, పైగా వాటిని ఎత్తు చేయలంటూ తమవాళ్ళకే కాంట్రాక్టులు ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొట్టారన్నారు. ఈ వ్యవహారం మొత్తం కిందనుండీ పైదాకా అక్రమమే అనీ, గణాంకాలను చూస్తే ఇదే అర్థమవుతొందనీ, ఈ విషయమై తమ నాయకులు పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీకి లేఖరాస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలతో నిజానిజాలని నిగ్గుతేల్చాలని కోరారన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి బండారం త్వరలో బయటపడుతుందని అన్నారు. త్వరలో తాము కాకినాడ సిటిలో జగనన్న ఇళ్ళు పథకంలో జరిగిన అవినీతి మీద సి.ఐ.డి. కి లేఖ రాసి విచారణకు కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, దళిత రక్షణ సమితి నాయకుడు విజయ్ మరియు జనసైనికులు కార్తీక్ రాజ్, రాజ్ కుమార్, గౌతం పాల్గొన్నారు.

త్వరలో ప్రజాపాలన ప్రభుత్వం

- జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : త్వరలో ప్రజాపాలన ప్రభుత్వం రాబోతోందని జనసేన,తెలుగుదేశం,పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వరరామ చంద్రాపురం,మండలకేంద్రంలోని ముఖ్యకార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అనుసరించాల్సిన పార్టీ విధివిధానాలపై ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రాబోవు 100రోజులు చాలా కీలకమని జనసేనపార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలకంగా వ్యవహరించబోతోందని,ప్రజలు పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పుకోసం చూస్తున్నారని మనకు అనుకూలంగా మలుచుకునేందుకు తీవ్రంగా కష్టపడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆందోళనలు, ధర్నాలతో రాష్ట్రం అతలాకుతలం అవుతోందని ఆయన చెప్పారు. ప్రజాప్రతినిధులు కన్ఫ్యూజన్‌లో కొట్టుమిట్టాడుతున్నారని,అధికార పార్టీఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పక్కచూపులు చూస్తున్నారని,దీన్నిబట్టి చూస్తే,ఓటమి భయంతో ఉన్నారని ఆయన చెప్పారు. రాబోవు 2024 ఎన్నికల్లో జనసేన,తెలుగుదేశం,కూటమి 160 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ 100 రోజులు కష్టపడి ఇష్టంతో పనిచేస్తే అద్భుతమైన పాలన ఈ రాష్ట్రంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకీలక సమావేశంలో కీలక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులతో కలసి ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ నాయకురాలు దాడి బేబి, టి.నాగమణిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారని, కనీసం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని, సమస్యలు వినే తీరిక ముఖ్యమంత్రికి లేదని, వారు ఆందోళన వ్యక్తం చేసారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు చేయాలని వారు తెలిపారు. ప్రజానాట్యమండలి కార్యదర్శి రొంగల వీర్రాజు, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, ఎం.రాంబాబు, కేదారి నాగులు అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సీతారత్నం, పేపకాయల వీరవిజయ లక్ష్మి, టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మి, తులసి, వరలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మనుషులంతా ఒక్కటే

- అనురాగాలు అభిమానాలు ఎక్కడ ఉంటే అదే నిజమైన మార్గం
- అగ్ని బాధిత కుటుంబాలను ఆదుకున్న ఆయుర్వేద వైద్యులు
- జమాల్ ఖాన్

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : మనుషులంతా ఒక్కటే అనురాగాలు, అభిమానాలు, ఎక్కడవుంటే నిజమైన సహాయకులు అక్కడే ఉంటారని ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం, వరరామ చంద్రాపురం,మండల కేంద్రంలోని రాజుపేట, గ్రామపంచాయతీ పరిధిలోని సీతంపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ముత్యాల వెంకటేశ్వర్లు, కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కట్టుబట్టలతో రోడ్డునపడ్డ బాధిత కుటుంబాకి, అవసరమైన సిమెంట్ రేకులు,విలువైన ఇంటి సామాగ్రి,అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాలీఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా,ఆదుకుంటామని,అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. వరదల సమయంలో వరద బాధితులను ఆదుకున్న విషయాలను గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. ప్రాంతాలు వేరైనా సహాయం చేయడమే ఏకైక లక్ష్యంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జ్ సుభాని,వరరామ చంద్రాపురం,పెద్దలు సర్వరాజ్,సీతంపేట, గ్రామ పెద్దలు,బొర్ర రాంబాబు, పొడ్డల నారాయణ,ముత్యాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఎత్తులు పెంచడానికి చర్యలు

- ట్రాన్స్‌కో ఏఈ పి.రమేష్

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పునరుద్ధరణ పనులు వేగంగా చేస్తున్నామని సామర్లకోట ట్రాన్స్కో ఎఇ పి రమేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .తక్కువ ఎత్తులో ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుచేయడం వల్ల జరుగు ప్రమాదాలను నివారించేందుకు వేదిక ఎత్తులు.పెంచి వాటిపై ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వల్ల మనుషులకు ప్రమాదాలు జరగడం కాకుండా పశువుల సైతం ప్రమాదాలు బారిన పడుతున్నాయని తెలిపారు. పట్టణంలో చాలా ట్రాన్స్ఫార్మర్లు మూడు అడుగులు ఎత్తులో ఉన్నాయని చెప్పారు సామర్లకోట పట్టణం పరిధిలో 400 ట్రాన్స్ఫార్మర్లు ఉండగా వాటిలో మొదటగా 20 ట్రాన్స్ఫార్మర్లు ఎత్తులు పెంచడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 10 ట్రాన్స్ఫార్మర్ల ఎత్తులు పెంచినట్లు చెప్పారు దీని కారణంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి.రమేష్ విజ్ఞప్తి చేశారు.

పులిమేరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం - పాల్గొన్న అధికారులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ బి.బి.వి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ మాట్లాడుతూ పిఎం జన్‌ధన్ యోజన, పిఎం స్వానిధి, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి భీమా, తదితర పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి సుమారు 17 రకాల పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిజెపి నాయకురాలు తుమ్మల పద్మజ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, చేతివృత్తుల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. రూ.5లక్షల రూపాయల విలువైన ఆయుష్మాన్‌భవ కార్డులు, ప్రపంచంలోనే భారీ కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. బిజెపి పెద్దాపురం ఇన్‌చార్జి విత్తనాల వెంకటరమణ తెలుపుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయడం జరుగుతుందని, పిఎం కిసాన్ ద్వారా ప్రతీ రైతుకు రూ.6000/- కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పులిమేరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, బిజెపి యువ మోర్చ నాయకురాలు కరెడ్ల దేవి, వైసిపి నాయకులు తుమ్మల అచ్యుతరామయ్య, బిజెపి నాయకులు చెరుకూరి రమేష్, తోట సత్య, పలువురు లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

సమాజంలో మార్పు కోసం.. సమాజ సేవక్

-రథసారథిగా రాజశేఖర్..-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో -మార్పు కోసం కొత్త సమాజం

గోకవరం, మేజర్ న్యూస్ : మెరుగైన సమాజం కోసం సమాజ సేవ క్ పత్రికను ఆదరించండి. గోకవరం మండలంలో తంటికొండ గ్రామానికి చెందిన కంచుమర్తి రాజశేఖర్ పలు పత్రికల్లో విలేకరిగా చేస్తూ.. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను పత్రిక లో ప్రచురణ చేసి సమాజాన్ని మార్చే దిశగా అడుగులు వేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలుపుతూ.. ప్రజల శ్రేయస్సు కోసం ఒక పత్రికను పెట్టాలని ఉద్దేశంతో. గోకవరంలో నివసిస్తున్న సమాజ సేవకులు ప్రొఫెసర్ శ్రీధర్, సమాజ సేవకి డాక్టర్ గాయత్రి లను కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలను ఖండించాలనే ఉద్దేశంతో పత్రిక పెట్టాలని వారిని ఆశ్రయించారు. దాంతో గాయత్రీ శ్రీధర్ దంపతులు రాజశేఖర్‌ను అభినందిస్తూ.. సమాజ సేవ కోసం మా సహాయం ఎవరికి కావాలన్నా మేము ఎప్పుడు వారిని స్వాగతిస్తామని తెలిపారు, ఇందులో భాగంగానే నూతనంగా జనవరి ఫిబ్రవరి నెలలలో ప్రజల ఆదరణతో ప్రారంభమవుతున్న సమాజ సేవ క్ అనే న్యూస్ పేపర్‌కు తమ సహాయ సహకారాలు అందించాలని. కంచుమర్తి రాజశేఖర్ గాయత్రీ శ్రీధర్ దంపతులు అడిగారు, సమాజ సేవ కోసం చేసే పోరాటంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరికొన్ని విషయాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.

సూర్య వార్తకు స్పందన

- న్యూస్ ఇయర్ గిఫ్ట్‌గా గుంటూరు బస్ సర్వీస్
- పాడేరు బస్ సర్వీస్ కూడా రేఖపల్లి మీదుగా
- వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వరరామచంద్రాపురం మండల వాసుల చిరకాల కోరిక గుంటూరు, బస్ తోపాటు, పాడేరు,బస్ కూడా రేఖపల్లి మీదుగా నడిపేందుకు ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, అధికారులతో మాట్లాడారని రెండు రోజుల్లో రేఖపల్లి మీదుగా యధావిధిగా తిరుగుతాయని వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, అన్నారు. ఆదివారం,మేజర్ న్యూస్ వార్తకు స్పందించారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా!అనుకున్న లక్ష్యానికి చేరుకునేందుకు శక్తికి మించి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఏలాంటి కన్ఫ్యూజ్ కావద్దని ప్రతీ బస్ రేఖపల్లి వచ్చేవిధంగా అధికారులతో మాట్లాడి సమస్యలు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి తానేటి వనిత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం - 2024ని పురస్కరించుకుని ప్రజలందరికీ రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం హోంమంత్రి వారి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆమె అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని.. ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని హోంమంత్రి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగాలని.. దేశానికి ఆదర్శంగా నిలుస్తూ రాష్ట్రంలో అమలవు తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగాలన్నారు. రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన పయనిం పజేసేందుకు జగనన్నకు భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని హోంమంత్రి తానేటి వనిత కోరుకున్నారు.

విద్యార్థుల్లో పర్యావరణ పట్ల స్పృహ అవసరం

సామర్లకోట, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో పర్యావరణ పట్ల స్పృహ అవసరం అని ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి స్రవంతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ మరుయు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సామర్లకోట ప్రతిభ పాఠశాలను శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి స్రవంతి సందర్శించారు. ఈ సందర్భంగా మొక్కలు పెంచండి పర్యావరణ పరిరక్షించడానికి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతు విద్యార్థుల్లో పర్యావరణ పట్ల స్పృహ అవసరం అని తెలిపారు. భవిష్యత్ తరాలకి మంచి పర్యావరణాన్ని అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వినియోగాన్ని పూర్తిగ